SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదువుచున్నారా?

103732

ఆంధ్రపత్రిక

ఓవాల్టిన్ & మిల్కోటిన్ ఉపయోగం
ఎం. వి. టి. నాగేశ్వరరావు & కో., భీమవరం (వ.గో.)

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటి 58 సంచిక 86 6 పుటలు 15 పైసలు

ఇదయం ✻✻✻ విజయవాడ శనివారం 26-6-1971 Regd. No. 506 THE ANDHRA PATRIKA

బంగ్లా సమస్యకు రాజకీయ పరిష్కారమే మార్గం: అగ్రరాజ్యాల ఒప్పుకోలు

తన విదేశీ పర్యటన ఫలితాలపై పార్లమెంట్‌లో స్వరణ్‌సింగ్ ప్రకటన

విదేశాంగ మంత్రి ప్రకటనపై పూర్తిచర్చకు కాంగ్రెస్ సభ్యుల వాగ్యుద్ధం: 28న చర్చకు ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 25:

తూర్పు బెంగాల్‌లో సైనిక పరిష్కారం జరగబోదని, అక్కడ అన్ని రకాలైన సైనిక చర్యలను తక్షణమే నిలిపివేయాలని రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, కెనడా ప్రభుత్వాలతో తాను జరిపిన చర్చల ఫలితంగా ఒక అంగీకారం కుదిరినదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు పార్లమెంటుకు తెలియజేశారు.

"కేరళలో అహింసావాదాన్ని బోధించే కొద్దీ ఒపాటి ఆరంభిస్తారట. వాలామందే చేరాల్సొస్తుంది! మరి అందరికీ పీట్లు దొరుకుతా... పీట్లు దొరక్క చస్తుంటేనూ!"

నేడు లోక్ సభలో కోపోద్రిక్తులై విరుచుకుపడిన అవరోధించిన కొత్త కాంగ్రెసు సభ్యులు ప్రపంచ రాజధానులలో కొన్నింటికి తాము జరిపిన పర్యటన గురించి విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ చేసిన ప్రకటనపై జూన్ 28న సభలో పూర్తి చర్చకు అనుమతిని పొందినారు. అంతకుముందు కుదిరిన అంగీకారం ప్రకారం శ్రీ స్వరణ్‌సింగ్‌ను వివిధ పక్షాల నాయకులు మాత్రమే ప్రశ్నించ దానికి అనుమతించబడింది.

చర్చకు ప్రభుత్వాన్ని సభాపతిని అనుమతించినందుకు శ్రీ జగజీవన్‌రామ్ నాయకత్వాన కాంగ్రెస్ సభ్యులు ఏకాగ్రదీక్షతో పోరాటం సాగించి విజయం సాధించారు. ఈ పోరాటం నాలుగవ లోక్ సభలోని కల్లోల దృశ్యాలను గుర్తుకు తెచ్చింది.

అయితే బంగ్లాదేశ్ ప్రజలను ఊచకోత కోయడం కోసం పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరాను నిండిస్తూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాలన్న తమ కోరిక పై వారు పట్టుబట్టలేదు.

తమ ఇటీవలి విదేశీయాత్రపై శ్రీ స్వరణ్ సింగ్ పార్లమెంట్ ఉభయ సభల్లో ఒక ప్రకటనచేస్తూ భారత్‌కు కాందిశీకుల ప్రవాహాన్ని తట్టడమే ఆపివేయాలని, కాందిశీకులు శాంతి, భద్రతలతో కూడిన పరిస్థితులలో స్థానాలకు తిరిగి వెళ్లే వాతావరణాన్ని కల్పించాలని, వ్యూహాలు పరిస్థితులు పునరుద్ధరించడానికి, తూర్పు బెంగాల్ ప్రజలకు ఆమోదయోగ్యమైన రాజకీయ పరిష్కారం ఒక్కటే మార్గమని కూడా ఆయా ప్రభుత్వాల వారితో తాను జరిపిన చర్చలవల్ల ఏకాభిప్రాయం కుదిరినదని చెప్పారు.

ప్రస్తుత పరిస్థితి చాలా విషమంగా వున్నదని, ఆ ప్రాంతం శాంతి, భద్రతలకు తీవ్ర సమస్యగా ముప్పు తెచ్చిపెట్టినదని ఆయా ప్రభుత్వాలు అంగీకరించాయని ఆయన అన్నారు.

ఈ దశలో పాకిస్తాన్ సైనిక పాలకులకు గమ్యాత్రం సైనిక సహాయాన్ని అందజేసినా ఆ సైనిక పాలకులు జరుపుతున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు ప్రోత్సాహం, మద్దతు లభించగలదని తాను ఆయా దేశాల వారికి స్పష్టం చేశానన్నారు.

పాకిస్తాన్‌కు ఎలాంటి ఆర్థిక సహాయాన్ని నిలిపివేసినా, తూర్పు బెంగాల్‌లో అది జరుపుతున్న శోచనీయమైన చర్యలను సమర్థించినట్లవుతుందని, పొరుగుదేశ ప్రజలను అణచివేస్తున్న మైనారిటీవర్గం సైనిక యంత్రాంగం అధికారంలో కొనసాగడానికి వీలుకలుగుతుందని కూడా తాను ఆయా దేశాల వారికి

మిగతా 2వ పేజీలో

మనిలాలో 200 పేద జంటలకు వైభవంగా సామూహిక వివాహం

మనిలా, జూన్ 25 : 14 నుంచి 65 సంవత్సరాల వరకు వయసు గల 2 వందల నిరుపేద జంటలకు నిన్న రాత్రి యిక్కడ దేదీప్యమానంగా అలంకరించబడిన పార్క్‌లో వైభవంగా వివాహం జరిగింది. ఒక స్థానిక సీసీడిమర కంపెనీ ఈ సామూహిక వివాహాలను ఏర్పాటు చేసింది.

ఈ జంటల్లో 80 జంటలు ఏడు సంవత్సరాలు అంతకు పైగా కాలం నుంచి పూరిగుడిసెల్లో కాపురం సాగిస్తున్నట్లు, ఈ జంటలను ఎన్నిక చేసిన ఒక ప్రైవేటు సంఘం వెలిబుచ్చింది.

బిషప్‌జార్జి బాలోడాక్ నాయకత్వాన 20 మంది మతగురువులు ఈ వివాహాలు జరిపించారు. వివాహాలు ఏర్పాటు చేసిన సంస్థ పలువురు అందాల రాణులనులోటి పెళ్లికూతుళ్ళుగా కిటాయికి నియమించింది. 50 మంది ఆఫీసర్ కాడెట్లు తోటే పెళ్లి కొడుకులుగా వ్యవహరించారు.

వధూవరులకు, ప్రేక్షకులకు ఈ తంతు చాలా వినోదం కలిగించింది. వివాహానంతరం ఉచితంగా విందు జరిగింది. బాణా సంచా కాల్చడం జరిగింది.

వివాహానంతరం 45 జంటలను ఖరీదైన కార్లలో విలాసాల నిలయమైన పెద్ద హోటల్‌కు తీసుకు వెళ్లారు. వివాహాలు ఏర్పాటు చేసిన కంపెనీవారు మీడియా వారు రాత్రి అక్కడ గడుపుతారు.

స్వయంగా వివాహం చేసుకునే స్తోమతులేని ఆ వధూవరులకు తెల్ల దుస్తులు, సంప్రదాయకమైన పోటోలు, ఏడు అడుగుల ఎత్తయిన పెళ్లి కేక్‌లు ఉచితంగా సమకూర్చబడ్డాయి. అయితే సంప్రదాయం ప్రకారం సూతన వధూవరులకు షాంపేన్ మాత్రం సరఫరా చేయబడలేదు.

వృద్ధ దంపతులలో ఒకరైన జోర్డాన్స్(64 సంవత్సరాలు) ఆయన భార్య అరవై సంవత్సరాల వయస్సుగల సాసిటా మకాహిరియా వివాహవేదిపై నుంచి తర్వాత తమ పాకకు తిరిగి వెళ్లిపోయారు.

గడచిన పాలసు సంవత్సరాలుగా తాము తమ స్వల్పాదాయంతో కొంత సొమ్ము దాచుకున్నామని యిప్పుడు తమ కల నిజమైనట్లయిందని సాసిటా పేర్కొన్నది. వారు కూడా లెట్టు కున్న 300 పెసోలు (360 రూపాయలు) యిప్పుడు స్వంతంగా వారు యిల్లు నిర్మించుకోవడానికి ఉపయోగ పడతాయి.

స్పానిష్ విజేతలు నగరాన్ని స్థాపించిన 400వ వార్షికోత్సవ సందర్భంగా మనిలా అంతటా జరిగిన ఉత్సవాలకు పతాకగా ఈ సామూహిక వివాహాలు జరిగాయి.

బంగ్లా సమస్య పరిష్కారానికి తనంత తానుగా భారత్ చర్య

స్వరణ్‌సింగ్ వివరణ: బంగ్లా ప్రజల ఒత్తిళ్లను నిస్పృహయంగా చూస్తూ ఊరుకోజాలమని ప్రకటన

న్యూఢిల్లీ: జూన్ 25 : బంగ్లాదేశ్ సమస్యకు సంతృప్తికరమైన రాజకీయ పరిష్కారం త్వరలో కుదరకపోతే భారత్ తనంతతానుగా చర్య గైకొనడం తప్పనిసరి కావచ్చునని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పారు.

అయితే రోజురోజుకు జరిగిన పర్యటన సమాధానమిస్తూ బంగ్లాదేశ్ ప్రజలు పడుతున్న బాధలను నిస్పృహయంగా చూస్తూ ఊరుకోజాలమని ఈ పరిస్థితి భారత భద్రతను ప్రగతిని కూడా దెబ్బతీస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

శరణార్థుల కోసం చేసిన సహాయం, సహాయానికై వాగ్దానాలకు భారత్ అమ్ముడు పోలేదని ఆయన స్పష్టం చేశారు. తన లక్ష్య సాధనకు అన్ని రంగాలలోను తన పోరాటం కొనసాగుతుందని ఆయన ఉద్ఘాటించారు.

చిటగాంగ్ రేవులో చైనా నౌక దగ్ధం

అగర్తలా, జూన్ 25 : చిటగాంగ్ రేవు అవుటర్‌హార్బర్‌లో బొగ్గుతో ఉన్న చైనా నౌక ఒకటి గత సోమవారం నాడు నిప్పంటుకొని చాలాభాగం కాలిపోయిందని ప్రత్యక్ష సాక్షి చెప్పినట్లు సకాలద్దు అవతలి నుంచి సమాచారం వచ్చింది.

మంటలు పోడ అంతా వ్యాపించాయి. అగ్నిమాపకదళం వారు సిబ్బంది లేక పనిచేయలేక సోయినందున పోడలో బొగ్గు అలా కాలుతూనే ఉంది.

అయితే ఈ మంటలను ఆర్పడానికి పాకిస్తాన్ నౌకా దళంలోని 'అగ్నిసాగర్' అనే అగ్నిమాపక నౌక వచ్చింది కాని మంటలు బయలుదేరిన చాలా కాలానికిగాని అది రాలేక పోయింది. అందువల్ల చైనా నౌక బాగా కాలి పోనడమేగాక మంటలు ఆపలేనంతగా ప్రజ్వరిల్లినందునపాకిస్తాన్ నౌకకూడాబాగాదెబ్బతింది.

కొత్తకాంగ్రెస్ నాయకుని హత్య: నిరసనగా కలకత్తా బంద్: పౌరజీవితం స్తంభన

కలకత్తా, జూన్ 25 : కొత్తకాంగ్రెసుకు చెందిన యువజన కాంగ్రెసు చత్రపరిషత్, విద్యార్థి కాంగ్రెస్‌లు చేసిన నిర్జప్తి పనుపరించి, నేటి ఉదయం 4 గంటల నుంచి 12 గంటల వరకు కలకత్తా బంద్ జరిగింది. బందువల్ల నగరంలోని పౌరజీవితం స్తంభించిపోయింది.

తూర్పు కలకత్తాలో బెలియాఘాటలోని మధ్యకలకత్తా జిల్లా యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ నారాయణ్ కార్‌ను ఆయన గృహంలో నిన్న రుండగులు హత్య చేసినందుకు నిరసనగా యీ బంద్ జరపాలని నిర్జప్తి చేశారు.

దుకాణాలను, మార్కెట్లను మూసివేశారు. బస్సులు పహా శకటాలు ఏవీ రోడ్లపై తిరగలేదు. డల్‌హౌసీ స్క్వేర్ ప్రాంతంలో కొద్ది వాక్తులు మాత్రం కనిపించాయి.

అయితే తూర్పు రైల్వేలోని సీల్దా డివిజన్‌లోని రైళ్లు మాత్రం యథాతథంగానే నడిచాయి.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ నేడు 18 సర్వీసులను రద్దు చేసింది. పాయింట్ టు పాయింట్ సర్వీసులను మాత్రం ఢిల్లీకి, బొంబాయికి, రాత్రి నాగపూర్‌కు విమానాలను నడుపుతుంది.

బంద్ కారణంగా బ్రిటన్ వైమానికసంస్థ తన ప్రయాణికులను బంద్ ప్రారంభం కావడానికి ముందే విమానాశ్రయానికి తీసుకు వెళ్లింది.

తూర్పు దిశగా వెళ్లే మూడు అంతర్జాతీయ విమానాలు డుండం విమానాశ్రయంలో దిగి వెళ్లవలసి ఉంది కాని నేడు ఒక్క విమానం మాత్రం పదిమంది ప్రయాణికులతో వచ్చింది.

నేడు జరుగవలసిన కలకత్తా విశ్వవిద్యాలయం బి. ఏ, బి. ఎస్ సి., ఆనర్స్ పరీక్షలను యీనెల 28వ తేదీకి వాయిదా వేశారు.

నేడు జరుగవలసిన మ్యాట్రిక్ ఫైనల్ పరీక్షలను కలకత్తా, హావుర, సోదేపూర్, కుపాటి, బారక్‌పూర్ ప్రాంతాలలోని కేంద్రాలలో రద్దు చేశారు.

తెల్లవారక ముందు సీల్దా డివిజన్‌లో రైళ్లు తిరిగాయి కాని సమ్మె చేస్తున్న వారాంటీల్లో ప్రదర్శనల వల్లను, కొన్ని స్టేషన్లలో కాంబులు విసిరిన సంఘటనల వల్లను తొలి వారిన తర్వాత రైళ్లను నిలిపి వేయవలసి వచ్చింది. యువజన కాంగ్రెసు మద్దతు దార్ల వర్గం ఒకటి స్టేషన్‌మాస్టర్ కార్యాలయాన్ని ఆదుయసి చుట్టుముట్టి, సీల్దా డివిజన్‌లోని రైళ్లను నిలిపి వేయాలని హెచ్చరిక చేశారని అధికారులు చెప్పారు. ఢంబు కింటాన్మెంట్, బారాకంగా స్టేషన్లపై బాంబులు విసిరారు. ఉల్లాదాంగా, పార్క్‌సర్కస్ స్టేషన్ల వద్ద ప్రదర్శనలు జరిగాయి.

బంగ్లాదేశ్‌లో విమోచన దళాల దాడుల ఉధృతి

పెక్కుమంది పాక్ సైనికుల మృతి: రైళ్ల రాకపోకలు పూర్తిగా పునరుద్ధరణ కాని స్థితి

అగర్తలా, జూన్ 25 : బంగ్లాదేశ్‌లోని కుష్టియా రంగంలో ఒకచోట పాక్ సైనికులు గల ఒక జీప్‌పై విమోచన దళాలు నిన్న ఆకస్మికంగా దాడి చేశాయి. ఈ సంఘటనలో ఒక పాక్ సైనిక అధికారి సహా ఏడుగురు సైనికులు మరణించారు.

ఇందుకు ప్రతీకారంగా పాక్ సైనికులు కుష్టియా ప్రాంతంలో గృహదహనాలు, హత్యలు ప్రారంభించారు. అమాయకులైన గ్రామీణ ప్రజలను చిత్రవధ చేస్తున్నారు. వీరిలో కొందరు మరణించారు.

పబ్నా జిల్లాలో చాండ్‌గడి అనేచోట ఒక పాక్ సైనిక శిబిరంపై దాడి జరుగగా తొమ్మిదిమంది పాక్ సైనికులు మరణించారు. మైమన్‌సింగ్ జిల్లాలోని ఖిదూరా—కిషోర్‌గంజ్ రోడ్డుపై చేటి ఉదయం విమోచన దళాలు పాక్ దళంపై మెరుపుదాడులలో కాల్పులు జరిపాయి. ఇరు సైనికులకు విరోధమస్థం వాటిల్లింది. కాశీపూర్ ఓపీ వంతో మరోచోట కూడా విమోచన దళాల కాల్పులలో పెక్కుమంది శత్రు సైనికులు మరణించారని అగర్తలాకు వార్తలు వచ్చాయి.

ఢాకాలో అనేకమంది బ్యాంకులను పెట్టి దోచుకున్న స్వర్ణాభరణాలను తిరిగి తెచ్చి అంటున్నారు. కాని వీరు ఇళ్లకు తిరిగి రావడానికి ముందే పాక్ సైనికాధికారులు పట్టుకుని ఆ ఆభరణాలు బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నట్లు విమోచన దళాల పత్రిక 'బంగ్లాదేశ్' వెల్లడించింది. ఈ ఆభరణాలను సైనికాధికారులు వంచుకుంటున్నారు.

తూర్పు బెంగాల్‌లో రైళ్ల సర్వీసులు సక్రమంగా జరుగక పోవడం వల్ల పాక్ ప్రభుత్వానికి రోజుకి 192 వేల రూపాయల చొరకు నష్టం వాటిల్లుతున్నదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియ వచ్చింది.

చిట్టగాంగ్ – ఢాకా రైలు ఇంకా నడుపబడే లేదు. తూర్పు బెంగాల్‌లోని చమురు శుద్ధి కర్మాగారంలో ఉత్పత్తి 80 వంతులు వరకు పడిపోయినందున కిరోసిన్‌కు కొరత ఏర్పడింది.

పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయి

అమెరికన్ రాయబార కార్యాలయం ఎదుట ఢిల్లీ పీసీసీ చే ప్రదర్శన

న్యూఢిల్లీ, జూన్ 25 : పాకిస్తాన్‌కు ఆయుధాలను సమ్మయి చేస్తున్నందుకు నిస్సహాయుడైన అమెరికన్ రాయబార కార్యాలయం ఎదుట ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఒక నిరసన ప్రదర్శనను నిర్వహించింది. ప్రదర్శకులు నిశ్శబ్ద వ్యతిరేక నినాదాలు సాగించారు.

ఆయుధాలతో నౌకలను పాకిస్తాన్‌కు పంపడం గురించి తీవ్రంగా ఖండిస్తూ వారు ఒక విజ్ఞప్తి పత్రం రాయబార కార్యాలయం అధికారులకు అందజేశారు.

బంగ్లాదేశ్ సమస్య పరిష్కారం అయ్యేదాకా ఆయుధాల సమ్మయిని ఆపివేయాలని ఆ విజ్ఞప్తిలో వారు అమెరికా ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.

భారత విద్యుత్ సంస్థకు అనుబంధ పారిశ్రామిక వాటిక

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయ సంస్థ తోడ్పాటుతో నిర్మాణం: వచ్చే ఏడు ఉత్పత్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 : భారత విద్యుత్ పరికరాల ఉత్పత్తి సంస్థ (ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్‌కు) అనుబంధంగా పారిశ్రామిక వాటిక నిర్మాణంలో సహాయ పడడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక సహాయ సంస్థ తలపెట్టింది. వివిధ రకాల విద్యుత్ పరికరాలను తయారుచేసే 30 లఘుపరిశ్రమల విభాగాలు ఉండే ఈ పారిశ్రామికవాటిక వచ్చే ఏడాది ఆరంభంలో ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. స్వామి నాథరెడ్డి విడిక్కడ మాట్లాడుతూ, ఈ పారిశ్రామిక వాటికకు అయే యంత్రాల ఖర్చులో 90 శాతం, స్థలం, భవనాల ఖర్చులో 8 శాతం తమ సంస్థ భరిస్తుందని చెప్పారు. సూత్రాలుగా అయితే యంత్రాల ఖర్చులో ఒక శాతం, స్థలానికి అయ్యే ఖర్చులో 60 శాతం ఈ సంస్థ సహాయం చేస్తుందని ఆయన చెప్పారు. మిగిలినదానికు అయే ఖర్చులో 85 శాతం ఆర్థిక సహాయం చేయడానికి సిండికేట్ బ్యాంకు అంగీకరించినదన్నారు.

ఇంతవరకు 17 మంది పారిశ్రామికులు తమ పరిశ్రమలను నెలకొల్పడానికి సంసిద్ధత తెలుపుతూ ముందుకు వచ్చారని, త్వరలో మరి 13 మంది పారిశ్రామికులుకూడా తమ ప్రతిపాదనలను అందజేయగలరని శ్రీ రెడ్డి అన్నారు. ఈ విభాగాలు నెలకొల్పడంలో పెంటరు ఇంజినీర్లు సుమారు 300 మందికి ఉపాధి కల్పించబడగలదని ఆయన చెప్పారు.

ప్రస్తుతం ఈ పారిశ్రామికులు తాము తయారుచేసే ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం ఉంటుంది కనుక, వారు ఉత్పత్తిపై కేంద్రీకరించవచ్చునని ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వ ఆర్థిక సహాయ సంస్థ ఈ పారిశ్రామిక వాటికకు సహాయం చేయడంతోపాటు, గత సంవత్సరం 294 సంస్థలకు సహాయం చేసిందని ఆయన చెప్పారు. ఈ సంస్థ ఇంతవరకు 654 లఘుపరిశ్రమలు, 152 మధ్యరకం పరిశ్రమలకు సహాయం చేసిందని ఆయన చెప్పారు.

ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థతోపాటు చెక్కా క్రాట్ పారిశ్రామిక పథకాలను నెలకొల్పడంలో సహాయపడింది. ఈ పథకం కింద, ఈ సంస్థ స్థలం, భవనాల ఖర్చులో 70 శాతం దాకా సహాయం చేసింది. 20 శాతం లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ ఇచ్చింది.

ఆగస్టు 15 శుక్రవారంలో హైదరాబాద్-కవీంద్ర భారతిలో
సాంస్కృతిక పోటీలు
15 గం. మించని బు రకథలు — నాట్యికల పోటీలు జరుగును
ఇతివృత్తం కాంగ్రెసు కార్యక్రమం, సిద్ధాంతానికి సంబంధించి ఉండాలి.
ఈ పోటీలు కాంగ్రెసు కార్యకర్తలకు మాత్రమే పరిమితము, లలిత సంగీతంలో కూడ ప్రవేశ గేయాల పోటీలు వుండును. అన్నిటిలోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయి. పోటీలో పాల్గొనే వారికి రాకపోకల ఖర్చులు యివ్వబడును.
దరఖాస్తులు జూలై 15 లోగా యీ క్రింది చిరునామాకు పంపవలెను.
సాంస్కృతిక విభాగము,
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ,
గాంధీభవనము, హైదరాబాదు.

ఎన్నో ఆలోచిస్తాం
పెళ్లికి ముందు — బళ్లో చేరే ముందు
అంటారని మాటలే—ఎవరు బోల్తా పడరు గదా! అందుకనే స్తాం! ఇదిగో వాస్తవం
1971 మార్చి పరీక్షా ఫలితములు.
మెట్రిక్ I క్లాసు :- 6505 6784 6858 6923 6965 7105 7115 7147 7148 7150 7157 7164 7172 7173 7253 7472.
II క్లాసు:— 6606 6693 6813 6856 6875 6878 6925 6927 6933 6947 6953 7026 7081 7089 7096 7099 7110 7134 7153 7163 7176 7274 7283 7308 7470 7474 7134 7337 973 1205.
III క్లాసు:— 54 మంది.
ప్రీ యూనివర్సిటీ I క్లాసు:—4563 4579 4594 4601 5352 5637.
II క్లాసు:— 1270 4430 4437 4491 4534 4560 4573 4581 4585 4599 4616 4625 4627 4632 4634 4635 4641 5320 5334 5351 5348 5548 5550 5553 5568 5602 5611 5612 5616 5628 5634 6165 6183 6184 6186 9016 9479 9801 10886 12347 13202
III క్లాసు:—68 మంది.
ఏ పరీక్షకైనా, ఎప్పుడైనా, ఎక్కడికైనా అవసరముంటే ఒక కార్డు వ్రాయండి.
రవి కళాశాల (బ్రాడీ పేట) గుంటూరు-2
బాలురు, హాస్టల్సు జూలై 1 నుండి
ఫోన్సు: 20917, 21192 డైరెక్టర్: C. V. N. భగన్ M.A.

కేంద్రమంత్రి శ్రీమతి నందినీ శతపథి
సన్మానము
విజయవాడలో ఈనెల 26 వ తేదీ మధ్యాహ్నం 12-30 గంటలకు తెంద సమాచార అండ్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రిణి శ్రీమతి నందిని శతపథి గారికి మేము చెయదలచిన సన్మానము యథాప్రకారముగా జరుగును. గనుక ఆహ్వానితులందరూ తప్పక విచ్చేయ గోరుచున్నాము.
విజయవాడ-3 ఇట్లు,
తి. 25-6-71 ఆంధ్ర ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్

మూవీ కంబైన్స్ విజయధ్వంకుపొగస్తున్నాయి
సుపుత్రుడు
ఈనాటి యువతీయువకుల అభిరుచులకు సరిపడే చిత్రం!
లక్ష్మీ

ముల్లు గుచ్చుకున్నాదీ
ముల్లు తీసి ముద్దుచెయ్
యిల్లు చేర్చర ఓ బావా!
సమర్పణ: అట్టిలిశెట్టి
సినిమా చిట్టిబాబు
నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి
దర్శకత్వం: టి. విఠల్ బాబు
సంగీతం: ఎ. సంజీవి
లక్ష్మీ పిలింస్ రిలీజ్
LAKSHMI

హోమియోపతి

హోమియోపతిక్ డాక్టర్లుగా రిజిస్టేషన్ పొందుటకై ఇన్స్టిక్షను తేక హిందీలో వ్రాయుంది
Board of Homeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

వాయిదా చెల్లింపులపై ట్రాన్సిస్టర్

NATIONAL GEM (నేషనల్ జెమ్)
3 బ్యాండ్, ఆల్ వేవర్స్, పోర్టబుల్ ట్రాన్సిస్టర్. వెల రు. 165/- నెలకు రు. 10/-వంతున చెల్లించినచో ప్రతి గ్రామము మరియు పట్టణమునకు పంపబడును.
A. E. CORPORATION (A. V.) POST BOX No. 2117 DELHI-7.

MACHINERY FOR SALE
AVAILABLE Ex-Stocks Precision Lathes 2 1/2" to 30"- Powerpresses 3 to 200 tons, Hydraulicpresses 10 to 200 tons, Shapers, Centre-less grinders Cylindricalgrinders, Capstan/secondoperation Lathes, Rubber Machinery, Graded, Chucks, Flypprreses Aircompressors and Woodworking and Printing machines — Also available on deferred payments without security Contact: Hindustan Machine Craft, D-1 Unity Building, J.C. Road, Bangalore-2.

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులు నెల్లూరు ధర్మల్ స్టేషన్, కోవూరువద్ద చేయుటకై సీలుచేసిన టెండర్లు నిర్ణీత టెండరు ఫారములో కోరబడుచున్నవి. ఈ టెండర్లు తేది 16—7—1971 మధ్యాహ్నం పన్నెండు గంటలలోపల దిగువ సంతకముదారు ఆఫీసుకు చేరునట్లు దాఖలు చేయవలెను. "నెల్లూరు థర్మల్ స్టేషన్‌వద్ద నేలబొగ్గు అన్‌లోడింగ్ పనులకు- తేది 16—7—71 న దాఖలు కావలసిన టెండరు రు అకు డి.డి నెం.... జతపరచబడినది. బోర్డు వారు చెల్లింపు షరతును అంగీకరించబడినది" అని టెండరు కవరుమీద వ్రాయవలెను

ఎ) టిక్కెట్‌తో కె. పి స్టేషను వాగ్నన్‌నుండి నేలబొగ్గు దించు పనులు

బి) బాగ్ టన్నెల్‌తో దించుటకు వీలుకాని బొగ్గు మరియు యితర పైపు వాగన్లనుండి మనుష్యులచే నేలబొగ్గు దింపు పనులు మరియు వాటిని పేర్చిపెట్టు పనులు

సి) నెల్లూరు థర్మల్ స్టేషన్‌వద్ద పేర్చియుంచబడిన నేలబొగ్గు నుండి, హాపర్ లేక హెటాచ్—స్క్రేపర్ రేంజిలోకి నేలబొగ్గును ఎక్కించు పనులు

అగ్రిమెంటు ఫారం కె 2 టెండర్లు అదే దినం సా 3 గంటకు, హాజరై యున్న టెండర్లు, లేక వారిచే నియమింపబడిన ప్రతినిధుల సమక్షములో బిడువబడును. టెండర్లు పెట్టదలచిన వారు పెట్టు ఒకటికి రూ 5—15 వంతున లోక్కముగా లేక మణీయార్డరుగా సీన్ ఆఫ్ అగ్రిమెంట్/ఎక్స్‌టెండింగ్ / మోడరిం టెండరింగ్ యింజనీరు ఆపరేషన్, నెల్లూరు వారికి తేది 15—7—71 సా 3 గంటల వరకు చెల్లించి, సూపరింటెండింగ్ యింజనీరు, ఆపరేషన్, ప్రకాశం పేట/నెల్లూరు వారి నుండి పొందవచ్చును. ప్యారా 1 లో తెలిపిన విధముగా సూపర్‌స్క్రయిబ్‌చేయని టెండర్లు స్వీకరించకుండా వాపసు పంపబడును.

టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు యితర వివరములు నెల్లూరులో ఇవ్వబడిన ఆఫీసుకు ఏ టెండరుదారునుగాని లేక అన్ని టెండర్లనుగాని నిరాకరించు అధికారము సూపరింటెండింగ్ యింజనీరు (ఆపరేషన్) నెల్లూరు వారు రిజర్వు చేసికొనియున్నారు.

వై ఎస్ శేషాద్రి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్ సర్కిల్, నెల్లూరు.

నెం 398
తంతి OPERATION

ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్సు శాఖ
కమిషనరువారి కార్యాలయము, హైదరాబాద్.

Notice in C. No C1/5032/69 Dated 9—6—1971
Notice Under the proviso to the section 74 (1) of the Act 17 of 1966

కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట టవున్, శ్రీ నాగలింగేశ్వరస్వామి ఆలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఈ క్రింది షెడ్యూలులో వివరించినట్టిన్ని మరియు స. నెం. 169/2ఎ లో ఉన్నట్టి ఎ 8 89 ఎకరాలు గల భూమిని విక్రయించుటకుగాను దరఖాస్తు చేసియున్నారు గనుక ఈ వ్యవహారములో ఆసక్తిగల వ్యక్తులు తమ ఆక్షేపణలను లేక సలహాలను వ్రాతపూర్వకముగా ఈ కార్యాలయమునకు 25—7—71 తేది లోగా అందునట్లు పంపవచ్చునని ఇందుమూలముగా తెలుపబడుచున్నది.

ఈ వ్యవహారము గురించి జాయింట్ కమిషనరువారు హైదరాబాద్, నాంపల్లి లోగల తమ కార్యాలయములో 26—7—71 తేది విచారణ చేయుదురు. సదరు విచారణకు హాజరుకావలసిన అంశములో తీర్మానము చేయుదురు.

షెడ్యూలు

(ఎ) ఉద్దేశించిన వ్యవహారము :
సం 169 2 ఎ లోగల యు. 8.89 సెం. విస్తీర్ణముగల భూమిని ఎ. 1 కి రు 3000 వంతున ప్రాయోజిత సెక్రటేరియేట్ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, జగ్గయ్యపేటకు విక్రయించుట.

(బి) ఆస్తుల యొక్క సరి అయిన వివరములు :—

స. నెం.	ఆలయం పేరు	స. నెం.	విస్తీర్ణము
1.	శ్రీ నాగలింగేశ్వరస్వామి ఆలయం జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా	169/2ఎ	యు. సెం. 8—89

(సి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులపై మదింపు చేసిన రివెన్యూ రు. 36-19

(డి) ఈ వ్యవహారములోని ఆస్తులకు గల లావాదేవీలు— ఏవీ లేవు.

(కమిషనరువారి ఉత్తర్వులతో)
(సం) కె. గో[illegible],
సర్టిఫికేట్ ఆఫీసర్.

వావలెను

కొత్తగా ఏర్పాటయ్యే మా బ్రాంచీలలో 150 బాలికలకు స్కూళ్లు, ఆఫీసు బాయ్స్ మెసెంజర్లు, పైఫిట్టర్లు, బిల్ కలెక్టర్లు, డ్రా సీటర్లు, బ్రాంచీసేల్స్‌మెన్లు వగైరా పురుషులకు ఎస్.ఎస్.ఎల్.సి. పాసు/పాసుకాలేని వారు, కుటుంబసభ్యులు, స్వంతచిరుసామాగ్రాతో, స్థోమతులు అంటించిన కవరు జతపర్చి దరఖాస్తులు పంపవచ్చును. Orient&co., Madras-12.

ట్రైయినింగ్

వెలకు రు 225/— జీతంగల ఒప్పంద ఉద్యోగములకు ట్రెయినింగ్ స్కాలర్ షిప్పులున్నవి. వివరములకు 9" x 4" కవరు 20 పైసల స్టాంపుతో పంపవలెను.
Gandhiji Technical Training Centre Rajagopalachari St., Vijayawada-2

వావలెను

లెక్కలు—ఫిజిక్స్, ఇంగ్లీషు—లెక్కలు, బయాలజీ—కెమిస్ట్రీ బోధించగల రిటైరు అయిన ఉపాధ్యాయులుగాని, డి.గోల్డర్స్ గాని కావలెను. ప్రిన్సిపాల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, ఋషిదేవర్ల పి. ఓ. గుడివాడతాలూకా కృష్ణాజిల్లాకు అప్లై చేయవలెను.

ప్రకటన

నేను 29—3—54 నం: తేదీని కాశీ కరుల రామస్వామిగారి కొమార్తె పద్మభూషణ శాస్త్రిగారితో వ్రాయించి రిజిస్టర్‌చేయించిన General Power of attorney రద్దుచేసినట్లు యిందు మూలముగా యావన్మందికి తెలియజేయుచున్నాను. యిందు విషయమై పద్మభూషణశాస్త్రి గార్కి నేను Registered post లో ఉత్తరం కూడా వ్రాశియున్నాను. కాశీకరుల శీతమ్మ,
W o వెంకటరమణమూర్తి.

వైద్యనిపుణుల రాక

చర్మ వ్యాధులు, ఆస్మా, సరమల బలహీనత నిపుణులు

మా వద్దన సిద్ధ వైద్యులు
డా. R.V. రాజన్
B.M.P. (Ind)
S. M. P.
క్రింది కేంద్రాలకు ప్రతినెల వస్తున్నారు.
తామర, బొల్లి, తెల్లమచ్చ, మహా మచ్చలు, సమాధానం, ఆస్మా, దగ్గు, రొమ్ముకూసరు, సరమల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోవండి.
కార్యక్రమ వివరములు
సంప్రదించుటకు ఫీజు రు. 3/— సంప్రదించే వేళలు ఉ. 8 నుండి సా. 4 వరకు.

ప్రతినెల	నివాస స్థలం.
27 నెల్లూరు	శ్రీ కోమల లాడ్జి కె. జి. వీధి.
28 తిరుపతి	హోటల్ ఫిలిమ్స్ రైల్వేస్టేషన్ దగ్గర.
29 చిత్తూరు	ఎం.ఎస్.ఆర్. లాడ్జి హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI
PALNI P.O. (Tamil Nadu)

ఢాకాలో గృహ నిర్బంధంలోవున్న భారత దౌత్య ప్రతినిధి ఇక్కట్లు

ఢాక్కా, జూన్ 25 : తూర్పు పాకిస్తాన్‌లో పాక్ నిర్బంధంలో ఉన్న భారతీయ దౌత్య కుటుంబాలలోని పిల్లలను, స్త్రీలను తమ స్వదేశానికి పంపివేసినట్లయితే తాము పాకిస్తానులో జీవితాంతం నిర్బంధంలో ఉండడానికైనా సిద్ధమేనని తాము తెలియజేశామని లూర్బు పాకిస్తానులో డిప్యూటీ కమిషనర్ శ్రీ సేన్‌గుప్తా పిన్న రాయిటర్ విలేకరి శ్రీ హెరాల్డ్‌సిట్రీనకు చెప్పారు.

ఆయనను పాక్ ప్రభుత్వం ఢాక్కా నగరం లోగల ఆయన నివాస గృహంలోనే గత 52 రోజులుగా నిర్బంధంలో ఉంచింది.

శ్రీ సేన్‌గుప్తా ఉంటున్న తెల్లని రెండంతస్తుల భవనము ఢాకాకు 8 మైళ్ల దూరంలో గుల్షన్ అనే శివారు ప్రాంతంలో ఉన్నది. అక్కడకు రాయిటర్ విలేకరి వెళ్లగా ప్రధానికులు అడ్డగించారు. అటుతరువాత ఆ విలేకరి శ్రీ సేన్‌గుప్తాను టెలిఫోన్ ద్వారా పిలిచి టెలిఫోన్ లోనే ఇంటర్వ్యూ చేశారు.

ఆ విలేకరి ఇలా వ్రాస్తున్నారు :—

మే 3 నుంచి శ్రీ సేన్‌గుప్తాను ఇల్లు వదలి బయటకు రానివ్వటం లేదు. ఢాకాలో గల ఇతర భారతీయులెవ్వరినీ ఆయన ఈ మధ్యకాలంలో కలుసుకోలేదు. కనీసం వారితో టెలిఫోన్‌లో మాట్లాడాలన్నా వారి టెలిఫోన్ లన్నీ తొలగింపబడ్డాయి.

దౌత్య కుటుంబాలకు చెందిన వారు ఢాకాలో 47 మంది స్త్రీలు, 102 మంది పిల్లలు ఉన్నారు. వీరి యోగ క్షేమాలేవీ 52 రోజులుగా శ్రీ సేన్‌గుప్తాకు తెలియదు. వారంతా ఢాక్కా శివారులలోనే మొత్తము నిండు భవనాలలో ఆక్కడ కొంతమంది అక్కడ కొంతమంది చొప్పున ఉన్నారు.

రాయిటర్ విలేకరికి శ్రీ సేన్‌గుప్తా చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి :—

ఇస్లామాబాద్ నుంచి భారత హైకమిషనర్ కార్యాలయం ప్రతి వారం శ్రీ సేన్‌గుప్తాకు సైకం పంపుతున్నది. కాని ఒకసారి రవ్వ దవ్వత్య (ప్రతినిధి) ఈ సైకం తీసుకునవచ్చి తనకు ఇవ్వబోగా పాకిస్తానీ అధికారులు అడ్డుపడ్డారు. ఈ సంఘటన మేలో జరిగినది. అప్పుడు శ్రీ గుప్తాకు, నౌకరుకు రెండు మూడు రోజులు తిండిలేదు. శ్రీ సేన్‌గుప్తాకు ఆహారపదార్థాలు ఆతని నౌకరు సమీపంలోని గ్రామములో గల మార్కెట్ నుంచి తెస్తాడు. ఆతనిని పెద్ద మార్కెట్ లోనికి పోయి మంచి వస్తువులు కొనుక్కొనివ్వరు. అంతేకాదు పాక్ సైనికులు నౌకరు మంగళి పాకలి పాలమనిషి వంటి సౌకర్యాలన్నీ ఆపివేశారు. అట్టివారెవ్వరిని లోపలకు రానివ్వరు. నా దుస్తులు ఉతకడానికి నౌకరుకు కూడా ఏప్రిల్ 26న తీసుకువెళ్లారని శ్రీ సేన్‌గుప్తా ఈ విలేకరికి చెప్పారు. ఆయనకు టేపురికార్డర్లుకాని, టిక్కర్లు స్టేయర్ కాని లేవు. బయటి ప్రపంచంలో సంబంధానికి ఆయనకు ఒకే ఒక్క సాధనం చిన్న బ్రాడ్కాస్టరు ఉన్నది. అంతే.

రాయిటర్ విలేకరి ఇలా వ్రాస్తున్నారు :

నేను శ్రీ సేన్‌గుప్తాను కలుసుకునేటందుకు వారి ఇరుకైన పడ్డకు రాగానే నా కారును పాక్ సైనికులు చుట్టుముట్టారు. నన్ను వారు ఆ ప్రక్కనే గల ఇంట్లోకి తీసుకుపోయి, శ్రీ సేన్‌గుప్తాను ఎవరు చూడాలన్నా విదేశాంగశాఖ అనుమతి కావాలి అని తమ్మోపై అధికారికూడా అక్కడ లేరు కనుక తాను నన్ను లోనికి పోనివ్వనని చెప్పారు. వారు చూస్తుండగానే నేను నా కారులోనే తిరిగిపోయి ఢాకా చేరుకుని టెలిఫోన్ చేశాను.

మట్టి పెళ్లపడి 8 మంది మృతి

బొంబాయి, జూన్ 25 : బొంబాయికి తూర్పున ఉన్న థెంబుర్‌లో ఉదయం మట్టిపెళ్ల విరిగిపడిన కారణంగా ఆరుగురు పిల్లలతో సహా మొత్తం 8 మంది మరణించారు. మరో ముగ్గురు గాయపడ్డారు.

మట్టిపెళ్ల విరిగిపడినప్పుడు తమ గుడిసెలో నిద్రిస్తున్న ఒక పురుషుడు ఒక స్త్రీ కూడా మరణించినవారిలో ఉన్నారు.

పర్షియాలంలో సహాయ చర్యలకు హైదరాబాద్ కార్పొరేషన్ ఏర్పాట్లు

హైదరాబాద్, జూన్ 25 : పర్షియాలంలో అహోరాత్రులూ సహాయ చర్యలు, రక్షణ కార్యకలాపాలు సాగించడానికిగాను హైదరాబాద్ నగరపాలక సంస్థ ఏర్పాట్లు చేసింది.

వరదలు, చెట్లు కూలిపోవడం, రోడ్డుకు అడ్డంగా, భవనాలు కూలిపడడం మొదలైనవి సంభవించినప్పుడు ప్రజలు రక్షణ కోసం ఈ క్రింద పేర్కొన్న అధికారుల నుంచి సహాయం కోరవచ్చును; సెంట్రల్ ఎమర్జెన్సీ సెక్షన్ ఇన్‌చార్జి, రెడ్‌హిల్స్, టెలిఫోన్ నెంబర్ 36666 (అహోరాత్రులూ సర్వీసు), అసిస్టెంట్ ఇంజనీర్ లేకఅసిస్టెంట్ సిటీ ప్లానర్, సర్దార్ మెహతా, టెలిఫోన్ నెంబర్ 43631 (మధ్యాహ్నం దక్షిణ మైదకు సంబంధించిన ఏర్పాటులకు, అహోరాత్రులు సర్వీసు), అసిస్టెంట్ ఇంజనీర్ లేక అసిస్టెంట్ ప్లానర్, కైరతాబాద్, టెలిఫోన్ నెంబర్ 32342 (మధ్యాహ్నం ఉత్తర మైదకు సంబంధించిన ఏర్పాటులకు. అహోరాత్రులు సర్వీసు), మునిసిపల్ సిటీ ఇంజనీర్, సికింద్రాబాద్ డివిజన్, టెలిఫోన్ నెంబర్ 72012 (సికింద్రాబాద్ డివిజన్)

చెట్టుకొమ్మలు విరిగి ముగ్గురు విద్యార్థుల మృతి

-ర్వాల్‌లో దుర్ఘటన

ధార్వార్, జూన్ 25: స్థానిక కర్ణాటక కళాశాల ఆవరణలో పెనుగాలి తాడిడికి ఒక చెట్టు కూలి ముగ్గురు విద్యార్థులు మరణించారు.

వీరిలో ఒక విద్యార్థి అక్కడికక్కడే మరణించాడు. మిగతా ఇద్దరూ ఆస్పత్రిలో మరణించారు.

గాయపడిన మరొక విద్యార్థి ఆస్పత్రిలో కోలుకొంటున్నట్టు తెలిసింది.

పశ్చిమ గోదావరిలో తొమ్మిది పంచాయితీల కాలపరిమితి పొడిగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 25 : పశ్చిమ గోదావరిజిల్లాలోని పెన్నమర్రు, భువరం, పల్లపరం, పెదపేగి, పెన్నమినలాలగూడెం, పెద పాడు, కలపర్రు, పట్లపాలెం, దొడి పట్ల గ్రామపంచాయితీల కాలపరిమితి 1971 సెప్టెంబరు 30 వరకు, లేదా ఈ పంచాయితీలకు మామూలుగా ఎన్నికలు జరుగు ఎలక్షనంతవరకు విస్తరించజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. పై రెండు కాలపరిమితులలో ఏది ముందు అయితే అది వర్తిస్తుంది.

ఈ పంచాయితీల కాలపరిమితి ఈ నెలతో అధికార కాలపరిమితికి పూర్తి అవుతుంది. ఎన్. జి. ఓ. ల సమ్మె కారణంగా అనుకున్న తేదీలకు ముందుగా ఎన్నికలు జరుపలేక పోయారు.

టెలిఫోన్‌ల తయారీకి మరో ఫ్యాక్టరీ

అలహాబాద్ సమీపంలో

న్యూఢిల్లీ, జూన్ 25 : టెలిఫోన్‌లను, అనుబంధ పరికరాలను ఉత్పత్తి చేసే ఒక కొత్త ఫ్యాక్టరీని ఉత్తరప్రదేశ్‌లో అలహాబాద్ సమీపంలోని నైనీలో ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వరంగంలోని ఇండియన్ టెలిఫోన్ పరిశ్రమలు ఈ ఫ్యాక్టరీ సహకారంగా ఉంటుంది.

కొత్త ఫ్యాక్టరీకి పెట్టుబడి రు. 6—8 కోట్లు. నిర్మాణం పూర్తయిన తర్వాత ఇది అయిదు లక్షల టెలిఫోన్‌లను, అనుబంధ పరికరాలను తయారు చేస్తుంది. మొత్తం ఆరువేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

ఈ ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించి, ప్రాథమిక కార్యక్రమం ప్రారంభమైందని, పార్లమెంటుకు సమర్పించిన కమ్యూనికేషన్లశాఖ వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

పాక్‌ను బండించడానికి అరబ్ దేశాల విముఖత

ఆఫ్రో—ఆసియన్ సంఘీభావసంస్థ సమావేశంలో బంగ్లాదేశ్‌కు మద్దతు లభించని పరిస్థితి

డమాస్కస్, జూన్ 25 : ఆఫ్రో—ఆసియన్ ప్రజల సంఘీభావ సంస్థ కార్యవర్గం 10వ సమావేశంలో బంగ్లాదేశ్ ప్రజల అభ్యర్థనకి సహాయపడే విషయంలో అరబ్ దేశాల ప్రతినిధులు అనుకూలభావం వ్యక్తపరచలేదు.

బంగ్లాదేశ్‌లో జరుగుతున్న సంఘటనల పట్ల పాకిస్తాన్ బాధ్యతను గురించి 60లక్షల మంది కాందిశీకులు తమ స్వదేశానికి తరలి వెళ్లేందుకు అనుమాలమైన రాజకీయ వాతావరణం నిత్యరూపు సెంకొల్పవలసిన అవసరం గురించి ఈ సమావేశం దృష్టి సారించి తేవడానికి భారత్ తీవ్ర కృషి చేసినప్పటికీ, తూర్పు పాకిస్తాన్ నుంచి పెద్ద ఎత్తున తరలి వస్తున్న కాందిశీకుల సమస్యలు మిగతా మిగతా విషయాలను అరబ్ దేశాలు పట్టించుకొనలేదు.

తూర్పు పాకిస్తాన్‌లో సంఘటనలకు గాను పాకిస్తాన్‌ను ఖండించడానికిగాని, యాహ్యా ఖాన్ సైనిక (ప్రభుత్వాన్ని నిలదీయడానికిగాని అరబ్ దేశాలు ఇష్టపడడం లేదన్నది స్పష్టమవుతోంది. సమావేశం వర్గాల వారన్నారు.

భారత ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ కె. డి. మాలవీయ ఈ సభలో ప్రసంగిస్తూ, తూర్పు పాకిస్తాన్ ప్రజలు సైనిక పాలనను ఏ పరిస్థితులలో వ్యతిరేకించినదీ, లక్షలాది మంది ఏ పరిస్థితులలో భారత్‌కు పారిపోయి వస్తున్నదీ అవగాహన చేసుకోవలసినదిగా 30 ఆఫ్రో—ఆసియన్ దేశాల ప్రతినిధులను కోరారు.

బంగ్లాదేశ్‌లో సంఘటనలు పాకిస్తాన్ స్వయంగా కల్పించుకున్నవని, తదనాన్తరం తమ స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి అందరూ పెట్టిన పరిస్థితులు కల్పించనిదో శాంతి ఉండదని ఆయన అన్నారు.

శరణార్థుల వలసల్ల భారతన్ని పడిన భారం భరించరానిదిగా ఉన్నదని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధి తన ప్రసంగంలో తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితికి భారతదే బాధ్యత అని ఆరోపిస్తూ, పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారాల్లో భారత్ జోక్యం చేసుకుంటున్నదన్నారు. భారత్ చాలా పెద్ద దేశం కనుక, శరణార్థులను భరించ గలదని కూడా ఆయన సూచించినట్టు ఈ సమావేశం వర్గాలవారన్నారు.

ఈ కార్యవర్గం అజెండాలో తూర్పు పాకిస్తాన్ పరిణామాలపై చర్చను చేర్చడంలో భారత్ తొలివిజయం సాధించింది. బంగ్లాదేశ్ ప్రతినిధి కబీర్ అహ్మద్ ఈ సమావేశంలో పాల్గొనడానికి కూడా అభ్యంతరం రాలేదు. కాని కబీర్ ప్రసంగం వినాలని భారత ప్రతినిధి చేసిన సూచన మాత్రం తిరస్కరించబడింది.

అల్పసంఖ్యాక వర్గాల ప్రత్యేక సమస్యల పరిశీలనకు యంత్రాంగం

లోక్‌సభలో ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 25— కేంద్రం—రాష్ట్రాల సంబంధాలకు కొత్త ప్రాతిపదికను నిర్మించాలని నిన్న లోక్‌సభలో సభ్యులు చేసిన సూచనలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తిరస్కరించారు.

నిజాల కేటాయింపు విషయంలో ఇప్పుడు ఉత్పన్నమవుతున్నదని, అందువల్ల ఉన్న వనరులు అత్యంత పరిమితమైనందున కేటాయింపులు పెంచటానికి కేంద్రం వశంలో లేదని ఆమె చెప్పారు.

జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం అల్పసంఖ్యాక వర్గాల ప్రత్యేక సమస్యల పరిశీలనకు ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయబడుతున్నదని ప్రధాని తెలిపారు.

మత సంబంధమైన ఉద్రిక్తతల పరిష్కారంలో జాతీయ సమైక్యత మండలి కృషిని సమీక్షిస్తూ సాధారణులకంటే అల్ప సంఖ్యాకులు యితర దళిత వర్గాల సంతృప్తి బతికేలా చూడడమే పెద్ద సమస్య అని, ఆమె అన్నారు.

ఉర్దూ భాషకు రాజ్యాంగ రీత్యా యిస్తున్న బడిన హామీలు ఆమలు జరిగేలా దూడాలని తాము వాంచిస్తున్నామని శ్రీమతి గాంధి చెప్పారు.

తాము ఈ విషయం పై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రితో చర్చించామని, ఆమె అన్నారు. బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కూడా చెప్పుకోదగ్గంత మంది ఉర్దూ మాట్లాడే ప్రజలున్నారని, ఆమె పేర్కొన్నారు.

ఉర్దూ భాషకు దాదాపు తగిన స్థానం యిస్తున్నదానికి ఆంధ్రప్రదేశ్ ఈ మధ్య కొంత చేసిందని ఆమె చెప్పారు.

వాణిజ్య సంబంధమైన అవాదేవీలు జరిగినప్పుడు మినహా మరే విధంగాను వ్యక్తుల సంస్థలు విదేశీద్రవ్యాన్ని ఆందుకోవడం పై నిర్బంధాలు విధించడానికి ప్రభుత్వం శాసనం తీసుకుంటగలదని, ఆమె తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం జరిపిన దర్యాప్తుకు తమ పరిచర్యగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఈ చర్యను గురించి ప్రతిపక్ష నాయకులకు లేఖలు వ్రాశారని ఆమె వెల్లడించారు.

అవసరమైన చర్యలు గైకొనబడినప్పటికీ అవినీతిని నిరోధించే వాతావరణాన్ని దేశంలో సృష్టించడం ముఖ్యమనిఆమె చెప్పారు.

సిద్ధాంత రహితమైన పార్టీ ఫిరాయింపుల సమస్యను పరిశీలించిన సంఘం సిఫార్సులు ప్రాతిపదికగా శాసనం చేసే విషయంలో చర్యలు సాగించాలని ప్రభుత్వం నిశ్చయించిందని, శ్రీమతి గాంధి వెల్లడించారు.

ఈ విషయాన్ని గురించి సుప్రీంకోర్టు ఎన్నికలకు ముందు తాము ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపామని, కాని అభిప్రాయాల సమాధానాలు కోరుతూ తాము ఆ తర్వాత వ్రాసిన లేఖలకు వాటి కొద్ది సమాధానాలు వచ్చాయని ఆమె వివరించారు.

రాజభరణాలు, ప్రత్యేక హక్కుల రద్దుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి వున్నదని ప్రధాని పునరుద్ఘాటించారు. సుప్రీంకోర్టు తీర్పులను, రాజ్యాంగ సంబంధమైన చిక్కు సమస్యలు ఉత్పన్నమైనవని, కొత్త శాసనం సూచిస్తాయిదా వాయిదాలతో ఎంతో జాగ్రత్త దూరదృష్టి అవసరమున్నదని ఆమె పేర్కొన్నారు.

బాబుగు లోక్‌సభ రద్దులో మరిరిపోయిన లోక్‌పాల్, లోక్‌యుక్త బిల్లు తిరిగి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడుతుందని, శ్రీమతి గాంధి చెప్పారు.

ప్రభుత్వాల నిర్వాహణ కాకుండా సమాజ రక్షణ విషయంలో గవర్నర్లకు మార్గదర్శక సూత్రాల నివ్వమని ప్రస్తావిస్తూ, ఈ విషయం పరిశీలించడానికి రాష్ట్రపతి నిర్వాహణ చేసిన గవర్నర్ల సమావేశం చర్చిస్తే, దేశీయాంగ శాఖ జోక్యం చేసుకోవలసిరావడం లేదని ప్రధాని తెలిపారు. ఈ సంఘటన నివేదిక కోసం కేంద్రం టూమని, రాష్ట్రపతి కోరినప్పుడు దేశీయాంగ శాఖ రంగంలోకి వస్తుందని, ఆమె వివరించారు.

ఢిల్లీలోని స్టేట్ బ్యాంకును హైజాక్ చేసి అరవై లక్షల రూపాయలు తీసుకున్న వీరప్పన్ కేసును విచారించిన ఢిల్లీ మేజిస్ట్రేటుకు ఆమె అదేశాలిచ్చారని శ్రీ జ్యోతిర్మయిబాసు (మార్క్సిస్టు) అన్నప్పుడు ఆమె తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. ఈ ఆరోపణ పూర్తిగా నిరాధారమని ఆమె పేర్కొన్నారు.

సివిల్ సర్వీసులో వున్న వారు తమకు తమ రాజకీయ సిద్ధాంతాలను బలవర్చలేక తాము కోరడం లేదని, పార్లమెంట్ నిర్ణయం మతాతీత తత్వానికి, (సజా సంక్షేమానికి వారు కట్టుబడి వుండాలని తాము కోరుతున్నామని ఆమె వివరించారు.

రాజకీయ బాధితులను పింఛన్ పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీమతి గాంధి చెప్పారు. స్వాతంత్ర్యయోధులు కోసం చేయవలసినంతగా చేయలేదని ప్రభుత్వం నిర్మించిందని ఆమె అన్నారు.

1950 తర్వాత పోలీసు సిబ్బందిలో జరిగిన పెంపుదల పట్ల కొందరు సభ్యులు వ్యక్తం చేసిన ఆందోళన గురించి ప్రస్తావిస్తూ పోలీసు శాఖ నిర్వర్తించే శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతలకు మాత్రమే ఈ పెంపుదల పరిమితం అగదని, ఆమె అన్నారు.

సైన్యంతోబాటు బాధ్యతలు పంచుకుంటున్న పరిపాలన, భద్రతా దళం పై రాష్ట్రాలు తరచుగా సహాయం కోరే కేంద్ర రిజర్వు పోలీసు శాఖ పై యింతలో అధిక భారం పడుతున్నదని, ఆమె తెలిపారు.

పోలీసు శాఖ సామర్థ్యాన్ని పెంచడానికి అది పడకను ప్రాతిపదిక పై పని చేసేలా చేయడానికి చర్యలు గైకొంటున్నామని ఆమె చెప్పారు.

"ఏదీనా చేయని బూర్జువా ప్రభుత్వం పై పోరాటం పేరిట కూడా జాతిని వీధి పనులు జరగరాదని ఆమె విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ పాకిస్తాన్ అమానుష చర్యలు

తెలంగాణా వెనుకబడిన వర్గాల ఖండన

హైదరాబాద్, జూన్ 25 : బంగ్లాదేశ్ ప్రజలపై జరుపుతున్న అమానుష చర్యలను పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం కట్టి పెట్టాలని, తెలంగాణా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కార్యకర్తలు సమావేశంలో తీర్మానించారు.

ఇస్లామిక్ రాజ్యాలన్నీ తమ సోదరభావం నిరూపించుకుంటూ బంగ్లాదేశ్‌లో జరుగుతున్న రక్తపాతాన్ని అరికట్టడానికి కృషి చేయాలని వారు కోరారు.

అధికంగా గ్రుడ్లు లభించే కోళ్లజాతి అభివృద్ధి

రాజేంద్రనగర్‌లో పరిశోధన పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్-25 : ప్రస్తుతం లభించే వాటికంటే సంవత్సరానికి గ్రుడ్లను ఎక్కువ సంఖ్యలో పెట్టే కోళ్ల జాతిని రూపొందించేందుకు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంవారు సహకారం అందజేస్తున్నారు.

గ్రుడ్ల సమస్యత అపారంగా గుర్తించబడిన శాకాహారులు కొందరకు కూడా సమృద్ధం అయినందున గ్రుడ్ల ఉత్పత్తి అత్యంత ప్రధానంగా భావించబడుతున్నది.

దేశవాళి కోళ్ల ఏడాదికి జన్మక్రమాట సగటున 30 లేక 40 గ్రుడ్లను పెడుతూ ఉంటవి. వైట్ లెగ్‌హారన్ వంటివి దీనికి సమానాలు అయిదారు రెట్లు గ్రుడ్లు ఎక్కువగా పెడతాయి.

విదేశాలనుంచి ఎక్కువగా గ్రుడ్లను పెట్టే రకం కోళ్లను దేశంలో ప్రవేశపెట్టటం వలన ఇటీవలి సంవత్సరాలలో వాణిజ్య పరిశీలో కోళ్ల పెంపకం దేశంలో అభివృద్ధి చెందడానికి ముఖ్య కారణాలలో ఒకటిగా భావిస్తున్నారు.

విదేశీ సహకారంతో నిర్వహించే కోళ్ల పెంపకం సంస్థలపై ఆధారపడుతూ ఉంటే కోళ్ల పెంపకం అభివృద్ధిలోపాటు విదేశీ మారకద్రవ్యం రాయల్టీ రూపేణా చెల్లించటం ఎక్కువ అవుతుంది గనుక అటువంటి నాటిపై ఆధారపడటం వాంఛనీయం కాదు.

కోళ్ల పెంపకం మరింత లాభదాయకం చేయడానికి కోళ్లను పుష్టివంతంగాను వ్యాధులు రాకుండాను ఉండేటట్లు కృషిచేయవలసి ఉంటుంది అని అందుకని ఈ సంబంధమైన పరిశోధనను కూడా రాజేంద్రనగర్ ప్రాజెక్టులో చేర్చాలని ప్రాజెక్టులో సంకల్పించారు.

ఈ పరిశోధన కార్యవర్గానికి చేయబడిన నాలుగు కేంద్రాలలో రాజేంద్రనగర్ వ్యవసాయవిశ్వవిద్య

బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం

అవసరమని అంతర్జాతీయ సమాజం గుర్తించినట్లు శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 25: బంగ్లాదేశ్ సమస్యను షేక్‌ముజిబుర్ రెహమాన్, ఆవామీ లీగ్ పార్టీలు కోరుతున్న పద్ధతిలో ఒక రాజకీయ పరిష్కారం అవసరమన్న విషయానికి అంతర్జాతీయంగా ఒక గుర్తింపు లభించిందనే అభిప్రాయాన్ని ప్రపంచపర్యటనాంతరం విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ వ్యక్తం చేశారు. కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశ మొకదానిలో శ్రీ స్వరణ్‌సింగ్ బంగ్లాదేశ్ వ్యవహారం పై ఆయా ప్రపంచ రాజ్యాల అభిప్రాయం వివరించారు.

తాము విదేశాలలో ఆయా ప్రభుత్వాలలో జరిపిన చర్చలలో భారతదేశం బంగ్లాదేశ్ శరణార్థులను సురక్షితంగా తమ స్వదేశానికి పంపివేయాలన్న దృఢ నిశ్చయంతో వున్నట్లు వ్యక్తం చేశామని శ్రీసింగ్ వివరించారు. శరణార్థుల్లో కేవలం తాత్కాలికంగామాత్రం భారత్‌లో తలదాచుకుంటికి వచ్చారు. వారిని భారతదేశం కేవలం అంతర్జాతీయ సమాజం తరపునమాత్రమే పాటిస్తున్నది. వారి సారు భారత్ పాక్ వివాదాల మూలంగా వస్తున్న వారు కారు. అంతర్జాతీయ సమాజం తరపునమాత్రమే భారత్ ఆదరిస్తున్నది. వారిని ఆదరించేబాధ్య అంతర్జాతీయమైనది అని ఆయన తమ పర్యటన లో స్పష్టం చేశారు.

అయితే ప్రస్తుతం తూర్పు బెంగాల్‌లో రాజకీయ కారణం దమన నీతి చలాయిస్తున్నారు. ఈ పరిస్థితులు యిట్లా వున్నకొద్దీ శరణార్థులు అక్కడికి తిరిగి పోడం పుత్తడి అని కూడా తాము విదేశ నాయకులకు వివరం చేశామని ఆయన అన్నారు. అక్కడ యాహ్యాఖాన్ నూరిస్తున్న కీలుబొమ్మల ప్రజా ప్రభుత్వ స్థానమన్న ప్రయోజనం వుండదు. అయితే ఏదుద్దర కోట్ల మంది అభిమతాన్ని శాశ్వతంగా త్రొక్కివేయగలగటం సాధ్యం కాని పని. ఈ సమస్యను పరిష్కరించటానికి అనేక మార్గాలు అంతర్జాతీయ సమాజం ఆలోచిస్తున్నది అని విదేశాంగ మంత్రి అన్నారు.

శ్రీ సింగ్ మాస్కో, బాన్, పారిస్, మాంట్రియల్, న్యూయార్క్, వాషింగ్టన్, లండన్‌లను సందర్శించారు. ఈ పర్యటనలో ప్రధాన వుద్దేశం బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింసా కాండను అంతర్జాతీయ ఒత్తిడిద్వారా నిలవేయటానికి, శరణార్థులు ప్రమాదాన్ని అవు చేయటానికి కృషి చేయమని కూడా వారిని కోరడానికి మాత్రమే చేశామని ఆయన వివరించారు.

పాకిస్తాన్ ప్రపంచంలో వేర్వేరు ప్రాంతాల గల వేర్పాటు ఉద్యమాలను ఉదహరిస్తూ శ్రీ షేక్ ముజిబ్ రహమాన్ కూడా అటువంటి వేర్పాటువాదియేనని దుష్ప్రచారం చేసింది. అయితేయిప్పుడు ప్రపంచ దేశాలు పాకిస్తాన్ చేస్తున్న యీ దుష్ప్రచారాన్ని గ్రహించాయి. షేక్ ముజిబుర్ రెహమాన్ సూచించిన ఆరు సూత్రాల కార్యక్రమం వల్ల ప్రపంచ దేశాలు సానుభూతితో చూస్తున్నాయి అని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్యయోధుల కుటుంబాల దుఃస్థితి

రాష్ట్రపతికి నివేదన

న్యూఢిల్లీ, జూన్ 25: ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని స్వాతంత్ర్య యోధుల కుటుంబాల దయనీయ జీవన పరిస్థితులను నిన్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి దృష్టికి తీసుకు రావడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య యోధుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఎల్. సుందరరావు నిన్న రాష్ట్రపతిని కలుసుకుని ఈ కుటుంబాలవారు దుర్భరంగా "దిక్కులేని వారుగా జీవనంసాగిస్తున్నారని తెలియజేశారు.

కొన్ని కుటుంబాలకు ముఖ్యంగా కాంగ్రెస్ పతాకాన్ని రూపొందించిన కీర్తిశేషులు పింగళి వెంకయ్య, 1930 ఉద్యమ కాలంలో ప్రాణాలకు తెగించి జాతీయ పతాకాన్ని ఎగిరేసిన కీర్తిశేషులు లోట నరసయ్య జాతీయవాద ముస్లిం నాయకుడు కీర్తిశేషులు గౌతోజ్ సాహెబ్‌ల కుటుంబాలకు సహాయం, పునరావాసం కల్పించడం అవసరమని ఆయన రాష్ట్రపతికి తెలిపారు.

ఈ కుటుంబాల పట్ల రాష్ట్రపతి సానుభూతివ్యక్తం చేశారని పీటిఐ గాని సమాచార ప్రెస్ యితర సహాయం గాని మంజూరు చేయడానికి వారి విషయాన్ని దేశీయాంగ శాఖకు తెలియజేస్తామని వాగ్దానం చేశారని, శ్రీ సుందరరావు విలేకరులకు తెలిపారు.

బంగ్లాదేశ్ సమస్య: కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం చర్చ

న్యూఢిల్లీ, జూన్ 25: విదేశీ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అరు రాజ్యాలలో జరిపిన చర్చలు తూర్పు బంగ్లాదేశ్ సమస్యను గూర్చి కేంద్రమంత్రివర్గ రాజకీయ వ్యవహార ఉపసంఘం చేసు పుల్లీ చర్చజరిపింది.

అయితే ఇప్పటికీగా జరిగిన ఈ చర్చల అనంతరం ఎలాంటి నిర్ణయం జరుగలేదు.

ప్రపంచ రాష్ట్రాలతో తాము జరిపిన చర్చలను గూర్చి శ్రీ స్వరణ్‌సింగ్ తమ సహచరులకు వివరించారు.

శ్రీ శ్రీ ప్రకాశకు అంత్యక్రియలు

హరిపాసి, జూన్ 25 : మహారాష్ట్ర మాజీ గవర్నరు, కాశీ విద్యాపీఠం అధ్యక్షుడు అయిన శ్రీ ప్రకాశ భువితికాలానికి నిన్న ఇక్కడ హరిశ్చంద్రఘాటలో దహనసంస్కారం జరిగింది.

శ్రీ శ్రీ ప్రకాశ ఏకైక పుత్రుడు శ్రీ యశోవర్మసి తండ్రి చితికి నిప్పు అంటించారు.

శ్రీ శ్రీప్రకాశ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు యు. పి. ముఖ్యమంత్రి శ్రీ కమలాపతిత్రిపాఠి, మాజీ ముఖ్యమంత్రి సి. బి. గుప్తాలు జక్కోగుంచి ఇక్కడకు వచ్చారు.

మాజీ కేంద్ర మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్, పీటిపాడుదల మంత్రి శ్రీ రామ్‌జతన్, బెనారస్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. కె. ఎల్. శ్రీమాలి, ప్రభృతులుకూడా హాజరయినారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు

హైదరాబాద్, జూన్ 25 : ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 26వ తేదీన రైలులో కాకినాడకు బయలుదేరివెడతారు. పిఠాపురంలో పారిశుద్ధ్యం పనివారి కాలనీకి మరు రోజున ప్రారంభోత్సవం గావిస్తారు. 28న బండారులంకలో నరదబాధితుల కాలనీకి శంకుస్థాపన చేస్తారు. అంత రేపటిలో రైలుమార్గమునకు ప్రారంభోత్సవం చేస్తారు. 29 ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

బంగ్లాదేశ్ సమస్యపై పాక్ మీద భారత్ యుద్ధం చేయదు

రక్షణ మంత్రి జగ్జీవన్‌రామ్ స్పష్టీకరణ

హరిపాసి, జూన్ 25 : బంగ్లాదేశ్ సమస్యపై పాకిస్తాన్‌మీద యుద్ధం ప్రకటించడం భారతదేశానికి ఇష్టంలేదని రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నిన్న ఇక్కడ తెల్పారు.

సింహం పక్కమీద ఎలా దాడి చేయుటో ఆలాగే ఒకవంతమైన రాజ్యం, ఒకహీనమైన రాజ్యంతో యుద్ధం చేయదని కూడా శ్రీ జగ్జీవన్‌రామ్ మొన్న వారణాసి యువజన క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

అంతేకాక పాకిస్తాన్ చేస్తున్న ఏ పనులను చూచి ప్రపంచం నివ్వెరగొంటుందో వాటిని భారతదేశంకూడా ఆ పనులు ఎందుకు చేయాలని ఆయన ప్రశ్నించారు.

"ఇతరుల స్వాధీనాలను చూశాగొనడమే మన విధానంకాని, మనవాళికి కష్టనష్టాలు కలిగించే యుద్ధంలో విజయం సాధించడం మన లక్ష్యం కాదు. మనవాళికి కష్టనష్టాలు కలిగించే విజయం, విజయంకాదు అనికూడా శ్రీ జగ్జీవన్‌రామ్ అన్నారు.

బంగ్లాదేశ్ వ్యవహారాలు భారత్‌కు ముప్పు తెచ్చిపెడుతున్నయనీ, అయితే దానిని ఎదుర్కొనే ధైర్యం మనకు ఉన్నదనీ ఆయన తెలిపారు. కాందిశీకులసమస్య భారత దేశం అభివృద్ధి కార్యక్రమాలను దెబ్బతీస్తున్నదనీ, కాందిశీకులపై నిత్యము రు. 1పుర కోట్లు ఖర్చు చేయవలసి వస్తున్నదనీ అన్నారు.

ప్రత్యేకించి ఏకైక మతం జాతీయతాభావానికి ప్రతీకకి కాజాలదని షేక్ ముజిబుర్ రెహ్మాన్ ప్రారంభించిన ఉద్యమం విరూపించిందనీ, అవాంతరాల వారి మధ్య జాతీయ భావం ఉండవచ్చునని ఆయన తెలిపారు.

బంగ్లాదేశ్ కాందిశీకులకు విదేశాలనుంచి అరా స్వల్పంగా అందుతున్న సహాయాన్ని ప్రస్తావించి, ఈ రోజులలో ఏ దేశంకూడా స్వప్రయోజనం చూచుకోకుండా మరో దేశానికి తోడ్పడుతున్నారు.

కాందిశీకులకు వీలైనంత ఎక్కువ సహాయం లభించజేయవలసిందిగా అయన్ను క్లబ్‌ను ఆయన కోరారు.

అంతకుముందు రక్షణమంత్రి సభాధ్యక్షత వహించినవారు ఉత్తరప్రదేశ్ విద్యార్థి పరిషత్తు కార్యకర్తలు ప్రదర్శనలు జరిపారు. షేక్ అబ్దుల్లాను, ఆయన అనుయాయులను ఆదుకోవాలని వారు నినాదించారు.

చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణకు నిర్బంధ అయిన ప్రివెన్షన్ కస్టడీలో ఉంచిన అంశాల దృష్ట్యా షేక్ అబ్దుల్లాపైన ఆయన అనుయాయులపైన ప్రభుత్వము తన విధానాన్ని సమీక్షం చేయాలని వారు కోరారు. షేక్ అబ్దుల్లా, ఆయన అనుయాయులు జాతి వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నందుకుగాను వారి అనుచరులను ఏదీ స్వాధీనం చేసుకోవాలని, వారికి కల్పించిన సదుపాయాలను అన్నిటినీ ఉపసంహరించాలని కూడా సూచిస్తూ విద్యార్థి పరిషత్తు రక్షణమంత్రికి ఒక మహజరు పంపించింది.

రాష్ట్రంలో బంగ్లాదేశ్ శరణార్థులకు ఆశ్రయం సమస్య

కేంద్రంనుంచి ఖచ్చితమైన సమాచార పరిస్థితి

హైదరాబాద్, జూన్ 25: కొందరు బంగ్లాదేశ్ కాందిశీకులను ఆంధ్రప్రదేశ్‌కు తరలించే విషయమై కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఖచ్చితంగా ఏమీ చెప్పలేదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి నేడు ఇక్కడ అన్నారు.

కొందరు కాందిశీకులకు ఏపని చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత తెల్పిందని ఇంకొకనిమిత్తంకొన్నిప్రాంతాలను కూడా సిద్ధం యుండడంజరిగింది అని ముఖ్యమంత్రి వివరించారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు ఉ. 7.00. మ.1.05 సా. 7.00, ఆంగ్లంలో వార్తలు : ఉ. 6.15, 8.15 రు. 1.30. సా. 6.00 రా. 9.00, 10.30.

ఆదివారం, జూన్ 27

హైదరాబాద్-ఎ

405.4 మీ

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తి సుధావళి 6.50 స్తుతిమాల 7.15 సంగీత శకలం 7.30 అమరవాణి 7.45 లలిత సంగీతం 8.30 చిత్రసీమ 9.00 డి. కె. పట్టమ్మాళ్.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 రెండు నాటికలు.

సా:—5.30 వి. సరస్వతి : వీణ 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.15 వ్యవసాయం, గృహ నిర్వహణ 7.30 వయోలిన్ 8.00 క్రీడారంగ సమీక్ష 8.10 ఈమాసపుపాట 8.15 పిరుకోరిక పాటలు 9.30 రాగం, తానం, పల్లవి 10.15 ధ్యాన గీత 10.35 జనగణమన.

కడప:—333.3 మీ

విశాఖపట్నం:—322.6 మీ

సా:—5.30 నుండి రా:—10.35 వరకు

హైదరాబాద్-బి

217.4 మీ

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత 6.45 భక్తిగానే 7.15 యువవాణి 9.00 పదోయిన్ 10.00 బజ్రంతెలియ

మ:—2.00 భక్తిగానే 2.20 మధుర సంగీత.

రా:—5.30 యువవాణి 8.15 నర్మం 9.00 భక్తిగానే 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి సుధావళి 7.15 సంగీత పాటలు 7.30అమరవాణి 8.30 బాలమురళి.

మ:—11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 పపిడింటులు 2.01 వి. లక్ష్మి : నాత్రం 3.00 రెండు నాటికలు.

సా:—5.30 హైదరాబాద్‌వికి 5.35 స్థానిక వార్తలు 6.05 ప్రాంతీయవార్తలు 6.15 రుక్మిణి కళ్యాణం—బుర్రకథ 7.15 పంటసీమలు 7.45 యువభారతి 9.30 రాగం, తానం, పల్లవి 10.15 హైదరాబాద్ వికి 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

416.7 మీ

ఉ:—6.00 వందేమాతరం 7.00 సంగీత సుధామృతం 7.30ధ్యానం వెనుకటిస్వరాలు పయోలిన్ 8.45 చిత్రగానం 9.15 సంగీత పాటలు.

మ:— 2.00 నాత్రం 1.00 వీణ 1.30 చిత్రగానం 1.40 లలిత సంగీతం 3.00 పరుగుపెట్టుకొని 3.35నాటిక 4.30 నాత్రం 6.45 చిత్రగానం 8.00 సంగీత నాటిక 9.15 ఈమాసపుపాట 9.20 నాట్య సంగీతం 10.00నాత్రం 10.35 కమలా జి.

కర్నూలు : వీణ 11.00 జనగణమన.

రాజ్యసభలో ఆంతరంగిక భద్రత బిల్లు ప్రతిపాదన

అర్డినెన్సుకు అసమ్మతి తెల్పే తీర్మానం వోటమి

న్యూఢిల్లీ, జూన్ 25 : మీసా 7వ తేదీన జారీచేయబడిన అంతరంగిక భద్రత ఆర్డినెన్సు అసమ్మతి తీర్మానాన్ని ప్రవేశపెట్టబడిన తీర్మానాన్ని రాజ్యసభ నేడు 124—40 వోట్ల తేడాలో ఓడించి పుచ్చింది.

అంతరంగిక భద్రతకు, స్వేచ్ఛకు, పరిరక్షణకు ఈ తీర్మానాన్ని తిరస్కరించవలసిందిగా పౌరుల వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ కె. పి. మంటో సభ్యులను విజ్ఞప్తి చేశారు. ఈ చట్టాన్ని అధికారదుర్వినియోగం జరగకుండా అధికారదుర్వినియోగం జరగకుండా ప్రత్యేకమైన పరిరక్షణలు ఏర్పరిచినట్లు ఆయన వివరించారు.

అలాగే శ్రీ అత్యాని తీర్మానంపై వోటింగ్ జరగాలని ప్రతిపక్షం పట్టుబట్టినప్పుడు శ్రీ మహావీర్‌త్యాగి మహా సంస్థా కాంగ్రెస్ సభ్యులు, ఒక అధికార సభ్యుడు ప్రభుత్వానికి అనుకూలంగా వోటు చేశారు. శ్రీ త్యాగి వోటింగులో పాల్గొనలేదు.

అనంతరము శ్రీ మంటో అంతరంగిక భద్రత బిల్లును సభలో ప్రతిపాదించారు.

తీర్మానంపై సుదీర్ఘ గంటలపాటు జరిగిన చర్చలో శ్రీ మంటో వాక్యం కత్తిరించుకుంటూ, ప్రభుత్వము కేవలం కాలక్షేపం కోరిం ఈ బిల్లు తీసుకురాలేదన్నారు. ఇది చేయవలదు అని, స్వేచ్ఛత్యాగాన్ని ప్రమాదం నుంచి రక్షించి శాంతి, భద్రతలను కాపాడేందుకు ఇది అని వాళ్ళన్నారని తెలిపారు.

అక్కడక్కడ కాందిశీకుల రాకవల్ల విషమ పరిస్థితి ఏర్పడిందని శ్రీ మంటో అన్నారు. పాకిస్తానీ గూఢచారులు, సాయుధ లక్షమంది ప్రవేశించి భారత భూభాగంలో ప్రవేశిస్తున్నారు. పిస్టళ్లు, తదితర సంఘ వ్యతిరేక శక్తుల దుర్చర్యలు పెచ్చుమీరుతున్నాయి. జాలీలు మరియు టోఘులు, ఆటంకాలు ఉండకూడదని మరి అవుతున్నారు. అంతరంగిక భద్రతకు, మత సామరస్యానికి ముప్పు వస్తుందా చూడటం ముఖ్యం ఏర్పడింది. ఈ పరిస్థితిని అధిగమించే కృషిలో ప్రభుత్వానికి సహాయపడటం అన్ని రాజకీయ పక్షాల విధ్యుక్తధర్మమని ఆయన అన్నారు.

దుర్విధ్వంస చర్యలు పట్ల ప్రభుత్వము, నిర్లక్ష్యంగా ఉండలేదు. ఉంది ? అని అని శ్రీ మంటో ప్రశ్నించారు. ఒక్క సంవత్సరంలో ఇలాంటి సంఘటనలు 4500 లు జరిగాయనీ, రైళ్లకు అగ్నిపాలు అపహరించబడుతున్నాయనీ ఆయన చెప్పారు.

చర్చ సంవత్సరంగా సభ్యులు పేర్కొన్న [illegible] ప్రస్తావించిన 22వ ఆర్టికలు కూడా పేరు జరిగిన తరువాత రైలు పలుసార్లు చర్యలను సూచిస్తున్నదనీ, శిక్షాస్మృతి సమీక్షించి నేరస్థులు హామీలు పొందుతున్నారనీ, విదేశీయుల పట్ల జేసిన రాజకీయం పరిమితం చేయడానికి, బహిష్కరణకు మాత్రమే తోడ్పడుతుందని తెలియజేశారు.

ప్రస్తుత చట్టం నేరాన్ని నిరోధించగలదనీ, పరిస్థితి జటిలం కాకుండాపోనీ, దానిని అదుపు చేయడానికి ఇది తోడ్పడుతుందనీ, ఆయన అన్నారు. ఈ శాసనం కూడా అన్ని రాష్ట్రాలకు పరిపాలకులకు వర్తిస్తుందనీ, అయినప్పటికీ ఇది ముఖ్యమైనది అయినదని తెలిపారు. కాగా రాష్ట్రాలు ఇంత బృహత్తర విషయాలపై శాసనాలు చేయజాలవు. సైన్యాన్ని పంజాబ్ గుజరాత్, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో దేశభద్రతకు, రక్షణకు తోడ్పడే శాసనాలు లేవని కూడా మంత్రి వివరించారు.

ఉష్ణగుండాల పునరుద్ధరణ

మంత్రి శ్రీ నరసింహారావు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

భద్రాచలం, జూన్ 25 : భక్తులకు వాటిలోపల్లో దూరంలో గల ఉష్ణగుండాలను పునరుద్ధరించే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సూచించారు.

అక్కడ వేడినీటి బుగ్గలు ఉన్నాయి. ఏడాది పొడుగున యాత్రికులు స్నానం చేయడానికి అవి ఉపకరిస్తాయి. ఆ స్నానం కేవలం పవిత్రమైనదేకాక ఆరోగ్యకరమైనదికూడా అని, మంత్రి అన్నారు. ఉష్ణగుండాల నీటి బుగ్గ గోదావరి మధ్యలో ఉందని, ఉత్సవ దినాలలోను, వైకుంఠ ఏకాదశికి, శ్రీరామ నవమికి యాత్రికులు ప్రస్తుతం దానిని ఉపయోగించడానికి సీలు ఉంటున్నది.

భద్రాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ నాగిరెడ్డి మంత్రి శ్రీ నరసింహారావును ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు.

ఇమ్మంజిల్లాలోవారు పొందే ప్రయోజనాలను భద్రాచలం దినిజనులకు ఇవ్వడానికి పీలు లేదని మంత్రి శ్రీ నరసింహారావు ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఆ దినిజనులు 1959 తూర్పు గోదావరి నుండి ఇమ్మంజిల్లాలో చేర్చడం జరిగింది.

రాజమండ్రికి నరసరావు రోడ్డు విషయం ప్రస్తావిస్తూ, ఆ ప్రాంతాలవారు తూర్పు గోదావరి జిల్లాకు వెళ్లడానికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు.

ఆలయం రాబడిని పాలుగు లక్షలనుండి ఎనిమిది లక్షల వరకు తీసుకురావడంలో శ్రీ నాగిరెడ్డి సేవలను మంత్రి ప్రశంసించారు.

—:o:—

కేంద్ర మంత్రి శ్రీ రంగనాథరెడ్డి

హైదరాబాద్, జూన్ 25 : కేంద్ర కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. వి. రంగనాథరెడ్డి 26వ తేదీన ఢిల్లీనుండి ఇక్కడకు వస్తారు. అదే రోజున విశాఖపట్నంలో విజయవాడకు బయలుదేరుతారు. జూన్ 27 ఉదయం ఒంగోలునుండి హైదరాబాదును కారులో వెళ్లి అక్కడనుండి విశాఖపట్నంలో ఢిల్లీకి వెళతారు.

తగినంత మురుగు పారుదల వసతులు లేవా...?

అయితే,
ఆరోగ్యమునకు
పరిశుభ్రతకు
హ్యూమ్
సెప్టిక్ ట్యాంకు
వాడండి.

- సులభముగా నెలకొల్పవచ్చును
- దుర్గంధం ఉండదు
- బలమైనది మరియు దృఢమైనది
- కుప్పు పట్టదు, చిల్లులు పడవు
- మరమ్మతుల ఖర్చులుండవు
- మునిసిపాలిటీలు, హౌసింగ్ కాలనీలు, అపార్టుమెంటులు కంట్రాక్టర్లు వగైరాలచే ఎక్కువగా వాడబడుచున్నది
- స్థాయువద్ద 24" నుండి 48" వరకు అన్ని సైజులలో లభించును.

ఇండియాలో అనేక నగరములవద్ద ఫ్యాక్టరీలు గలవు.



ఎక్కువ వివరములకు వ్రాయండి :—
ది ఇండియన్ హ్యూమ్ పైప్ కం. లి,
రిజి. ఆఫీస్: కన్‌స్ట్రక్షన్ హౌస్, బల్లార్డ్ ఎస్టేట్,
వాల్చంద్ హీరాచంద్ మార్గ్, బొంబాయి-1.
ఇది వాల్చంద్ ఇండస్ట్రీస్ వర్గమునకు చెందినది

ఫ్యాక్టరీలు :—ఇండస్ట్రియల్ ఏరియా : (1) అజామాబాద్, చార్‌మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ యెదుట, హైదరాబాద్—20 (2) కంట్రోల్‌రోడ్, నిజామాబాద్ (ఆంధ్ర). (3) అరక్కోణం, రైల్వే ఇంజనీరింగ్ వర్క్‌షాప్ వెనుక (ఉత్తరఆర్కాట్ జిల్లా) లుమళవాడు (4) 45 సెల్వన్‌రోడ్, శ్రీరంగం—రైల్వే స్టేషన్ యెదుట, తిరువాన్ కోయిల్ పోస్టు, తిరుచ్చినాపల్లి.

అవి బాటాయే అని రూఢిగా తెల్సుకోండి

కెమిలాన్‌తో తయారు చేసిన బాటా బాటా శాండల్ మన్నిక సాటిలేనిది. వాటితో ఎంత దూరం నడిచినా సరే కెమ్మెడెదరకుండా కొత్త వాటిలా వుంటాయి. మురికిని చూసి నవ్వు తాయి. తడి గుడ్డతో తుడిస్తే చాలు శుభ్రంగా వుంటాయి. దయచేయండి. నేడే చూడండి రకరకాల కొత్త శాండల్ జోళ్లు. కంటికింపైన స్టయిల్లున్నాయి. అందరికీ నచ్చు తాయి.

● రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కులు

గంటల పంచాంగం

శ్రీ నిరోధికృత్ సం. ఆషాఢ శుద్ధ పంచమి

1971వ సం. జూన్ 26, శనివారం తిథి: శు. పంచమి : రా. 4.10, ఆశ్లేష : 24.00, వర్జ్యం : సా. 5.40 మొదలు 7.23 వరకు.

1971వ సం. జూన్ 27, ఆదివారం తిథి: శుద్ధ షష్ఠి : 24.00, ఆశ్లేష : ఉ. 5.54, వర్జ్యం : సా. 6.55 మొదలు 8.40 వరకు.

ఆంధ్రపత్రిక

ఎవరు లేకుండా యెవరికించిన
పత్రికల యభిప్రాయము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
వినాయకుడను వరము ధర్మపదము - ఇబ్లిన్
(మహాభారతము)

శ్రీ నిరోధికృత్ సం. ఆషాఢ శుద్ధ పంచమి
శనివారం

అమెరికా ఆయుధాలు

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సప్లయి, వానిని వోడలకు ఎత్తడము, ఆ వోడలు బయలు దేరడము — ఈ విషయాలపై పార్లమెంటులో కొంత చర్చ జరిగింది. ఆ సందర్భంలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ చేసిన ప్రకటనసంతుమనంతోకూడినదై, విశిష్టంగా ఉంది. ఆ మిలిటరీ సామగ్రుల వ్యవహారాన్ని గురించి అమెరికా అధికారులు వివరణ ఇచ్చారు. ఆ సామగ్రులు—బంగ్లాదేశ్‌లో మార్చి 25 సంఘటనలు ప్రారంభం కాకముందు బేరసారాలు జరిగి ఉన్నటువంటివని, ఆ బేరసారాలకు సంబంధించిన విషయాలు వారు చెప్పారు. ఆ తరువాత మార్చి 31, ఏప్రిల్ 6 తేదీలలో నామకార్థపు మొత్తం విలువగల కొత్త లైసెన్సులు జారీ అయినట్లు గూడా ఇప్పుడు ఒప్పుకుంటున్నారు. ఒక్క ప్రజాస్వామ్య రాజ్యాలలో తప్ప, ఈ రకమైన నైతిక ధైర్యం తదితరమైన రాజ్యాలలో పెద్దగా కన్పించదు. పాకిస్తాన్‌కు పెద్ద ఎత్తున సహాయం చేస్తున్న కమ్యూనిస్టు చైనా ఏ విధంగా ఆ సహాయం చేస్తున్నదీ వదంతులున్నానే గాని, తదితరంగా ఎవ్వరికీ స్పష్టంగా తెలియదు. ఇప్పుడు అమెరికా ఆయుధాలతో నౌకలు బయలుదేరడం విషయం అమెరికాలో ఒక ప్రఖ్యాత పత్రిక ప్రకటించగలగడము గూడా ప్రజాస్వామ్య ధర్మ పద్ధతికి అనుగుణమైనదే.

అయితే పాకిస్తాన్‌లో చెలరేగి ఉన్న వికటవిపరీత పరిస్థితిదృష్ట్యా ఈ ఆయుధాల సరఫరా — అటువంటి సహాయాన్ని, అచ్చట రాజకీయ పరిష్కారం సాధ్యం అయ్యేదాకా ఆపాలని అనుకున్న అనంతరం—జరగడం విచారకరమైన విషయమే అనవలసి ఉంటుంది. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం గూడా గ్రహించకపోలేదు. అందువల్లనే ఇప్పుడు భారత ప్రభుత్వ అభ్యర్థనను పురస్కరించుకొని ఆ నౌకల —అసలు అమెరికా నుంచి మిలిటరీ సామగ్రుల వేసుకొని బయలుదేరిన నౌకల—తరలింపు విషయ న్ని గురించిన అభ్యర్థనను తక్షణం పరిశీలన చేయాలని అనుకున్నట్లు వచ్చినవార్త గూడా వారి అభిప్రాయాన్ని తెలియపుతున్నది.

ఇంకోవిధంగా చూస్తే, ఈ విషయాన్ని గురించి ఇంతటి రాద్ధాంతం అవసరమా అని అనిపిస్తుంది. ఒకరికి అనిష్టమైన ఒక విధానాన్నే ఒక రాజ్యం అనుసరిస్తున్నదనుకుందాం. అప్పుడు ఆవతలి రాజ్యం అనుసరించే విధానం ఆ రాజ్యానికి గూడా అనిష్ట విధానం అవుతుందికదా! ప్రపంచంలో బహు రాజ్యాలు ఉన్నప్పుడు, ఆ బహు రాజ్యాలు గూడా తమ తమ స్వప్రయోజనాలనుబట్టి, తమ తమ విధానాలను నిర్ణయించుకుంటూ ఉంటాయి. ఈ విధానాలకు కొన్ని కొన్ని విషయాలలో సామ్యం ఉన్నప్పటికీనీ, అన్ని విషయాలలోను సామ్యం తరచు ఉండదు. ఇందుకు బంగ్లాదేశ్ వ్యవహారం విషయంలో భారత్ నైఖరిని, భారత్ అత్యంత సన్నిహితంగా ఉంటున్న అరబ్ రాజ్యాల నైఖరిని పరికిస్తేనే తెలుస్తుంది. కాబట్టి, ఇటువంటి విషయ లలో ఉద్రేకాలకు దిగి లాభం లేదు. పైగా అందువల్ల దేశ స్వప్రయోజనాలకు ఒక్కొక్క సందర్భంలో దెబ్బ కూడా తగులవచ్చు.

